WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

28-02-2025



06

మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

# గ్రీస్ ల్యాండ్ డెవలపర్స్ భూ కుంభకోణం

9 మందిపై కేసు నమోదు

పోలీసుల దర్యాప్తులో కీలక సమాచారం



05




06

# ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

## సాయంత్రం 4.00 గంటల వరకు 93.05 శాతం

### పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించిన... జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్

జిల్లాలో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించినట్లు, సాయంత్రం 4.00 గంటల వరకు 93.05 శాతం పోలింగ్ నమోదు అయిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రిక్కా బజార్ హైస్కూల్ లో ఉన్న టీచర్స్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ శాసన మండలిలో టీచర్స్ స్థానాల ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన 24 పోలింగ్ కేంద్రాలలో టీచర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు.

ఖమ్మం, మహా



జిల్లాలో 4089 మంది టీచర్ ఓటర్స్ ఉన్నారని, ఉదయం 8:00 గంటల నుంచి ఉదయం 10:00 గంటల వరకు 20.35 శాతం, మధ్యాహ్నం 12:00 గంటల వరకు 54.34 శాతం, మధ్యాహ్నం 02:00 గంటల వరకు 79.53 శాతం, సాయంత్రం 4:00 గంటలకు 93:05 శాతం పోలింగ్ నమోదు అయిందని తెలిపారు.

# విరుచుకుపడ్డ మైక్రోఫైనాన్స్ ఏజెంట్లు

### ఇంట్లోకి చొరబడి దుర్భాషలాడి, కుర్చీతో దాడి

### త్రోపులాటలో విరిగిన సామాన్లు

వాయిదా చెల్లించడంలో ఆలస్యం జరిగిందన్న కారణంతో మైక్రోఫైనాన్స్ సంస్థ ఏజెంట్లు ఓ కుటుంబంపై దాడికి పాల్పడిన ఘటన అశ్వారావుపేట పట్టణంలో కలకలం రేపింది. జంగారెడ్డిగూడెంకు చెందిన స్పందన మైక్రోఫైనాన్స్ ఏజెంట్లు ఇంట్లోకి చొరబడి దుర్భాషలాడి, కుర్చీతో దాడికి ప్రయత్నించారని బాధితులు ఆరోపిస్తున్నారు.



మహా పత్రిక
ANN తెలుగు

# అనుమానస్పద స్థితిలో హమాలీ మృతి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 27 మహా :** ఓ రైస్ మిల్లులు బీహార్ కు చెందిన హమాలీ అనుమానస్పద స్థితిలో అమృతి చెందాడు... స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని పైనం పల్లి సమీపం లోని పద్మావతి శ్రీనివాస్ బాయిల్ రైస్ మిల్లులో బీహార్ కు చెందిన హమాలీ మహమ్మాద్ ఇంతియాజ్ (51) గురువారం మృతి చెందాడు. బీహార్ కు చెందిన ఇంతియాజ్ గత కొంత కాలంగా మిల్లులో హమాలీ పనులు చేస్తున్నాడు. గురువారం తెల్లవారు జామున చూడగా..చనిపోయి ఉన్నాడు. మిల్లులోని వడ్ల ను స్టోర్ చేసే డ్రయర్ పై నుంచి కింద పడి చనిపోయినట్లు తెలుస్తుంది. కాగా అంత ఎతైనా డ్రయర్ ను ఎందుకు ఎక్కాల్సి వచ్చిందో తెలియాల్సి ఉంది. మిల్లు ఆడుతున్న సమయంలో కాకుండా రాత్రి సమయంలో మిల్లుకు ఎందుకు వచ్చాడు అనే విషయం -తెలియాల్సి ఉంది. మృతి పై మిల్లు యాజమానులు ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మండలంలో 93 శాతం పోలింగ్




**నేలకొండపల్లి, ఫిబ్రవరి 27 మహా మహా:** ఉపాధ్యాయుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి గురువారంజరిగిన పోలింగ్ మండలంలో ప్రశాంతంగా జరిగింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించిన పోలింగ్ ఉపాధ్యాయులు ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. మొత్తం 55 ఓట్లు కు గాను, 51 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారిలో 34 మంది పురుషులు, 17 మంది మహిళలు ఉన్నారు. మరోక నలుగురు ఉపాధ్యాయులు ఓటు హక్కు ను వినియోగించుకోలేదు. ఓటు హక్కు వినియోగించుకోని ఉపాధ్యాయులలో ముగ్గురు పురుషులు, ఒక మహిళ ఉన్నారు. నేలకొండపల్లి మండలం లోని పోలింగ్ కేంద్రంలో 93 శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు ప్రకటించారు. కాగా పోలింగ్ కేంద్రాల వద్ద బీజేపీ, సీపీఎం, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఓటర్ల ను కలిసి ఓట్లు అడిగారు. బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, సూరేపల్లి జ్ఞానరత్నం, షర్ఫుద్దీన్, మెయినుద్దీన్, తొగాటి నాగచారీ, బాజా రామకృష్ణ, మల్లేబోయిన గోవిందరావు, నరసింహారావు, గెల్లా చక్రపాణి, కృష్ణారావు, గెల్లా నాగసాయి, కందరబోయిన గోపి, కొండా హర్ష, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న కారును ఢీ కొట్టిన మరో కారు



**బోనకల్,ఫిబ్రవరి27, మహా:** ప్రమాదవశాస్తు ఆగి ఉన్న కారును మరొక కారు ఢీకొన్న సంఘటనలో వ్యక్తులు పడ్డ సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని బోనకల్ సాయిబాబా గుడి వద్ద ఆగి ఉన్న కారును మరొక కారు ఢీ కొట్టిన సంఘటనలో మహబూబాబాద్ జిల్లా మహబూబాద్ కి చెందిన కొవ్వలూరు వినయ్ (30) ఖమ్మం రఘునాథ పాలెం చెందిన అల్లిక రామలింగేశ్వర రావు (30)ఇద్దరూ కోటప్పకొండకు దేవదర్శనానికి వెళ్లి వస్తూ గురువారం తెల్లవారుజామున సాయిబాబా గుడి వద్ద కారు పక్కకు ఆపి విశ్రాంతి తీసుకుంటున్నారు,అదే సమయంలో ఖమ్మం నుండి బోనకల్ వైపు వస్తున్న కారు ఢీకొనగా వీరు ఇరువురికి గాయాలయ్యాయి, 108 సిబ్బంది కోట భానుసహన్ కలసాని వెంకట్రావు ప్రధమ చికిత్స అందిస్తూ మెరుగైన వైద్యం కోసం ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు.

# పోలింగ్ సరళిని పరిశీలించిన గల్లా



**బోనకల్,ఫిబ్రవరి 27,మహా:** ఉపాధ్యాయ ఏమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూతు 100 వద్ద ఖమ్మం,నల్గొండ,వరంగల్ ఉమ్మడి అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డి కి మద్దత్తుగా శిబిరం లో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ,మధిర కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు,ఎమ్మెల్సీ ఎన్నిక ఇన్చార్జి శ్రీధర్ రెడ్డి,రాష్ట్ర కిషన్ మోర్చా నాయకులు బోళ్ల బిక్షపతి మండల అధ్యక్షురాలు తాళ్లూరు మౌనిక సురేష్, ఎమ్మెల్సీ పోలింగ్ సర్వేని పరిశీలించారు.ఆయన వెంట జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు తాల్లూరు సురేష్ ఓబీసీ మోర్చా జిల్లా జంపాల రవి, యువ మోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరశురాం, మండల నాయకులు దొంతు రాధాకృష్ణ, బంధం నాగేశ్వరావు, వజ్రాల మల్లాచారి, మామిళ్ళ కోటేశ్వరరావు, ఎడవల్లి కృష్ణ , మరీదు రామారావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సౌఖ్యం కోసం ప్రార్థించాను

## ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం | జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం - మహా:** ఖమ్మం జిల్లా ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించానని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయాన్ని గురువారం సందర్శించిన ఆయన, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజల ఆరోగ్యాన్ని, శాంతిని కోరుతూ స్వామివారి దివ్య ఆశీస్సులను అభ్యర్థించామని ఆయన తెలిపారు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం అవసరమైన ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్, ప్రభుత్వం అన్ని విధాలు గా ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

### స్వామివారి దివ్య ఆశీస్సులు కోరిన కలెక్టర్

ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక శాంతిని అందించే పవిత్ర స్థలంగా పేరుగాంచింది. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆలయాన్ని సందర్శించి, స్వామివారిని దర్శించుకున్నారు. 'జిల్లా ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించాను' అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతర ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. భక్తుల రద్దీ, వారి సౌకర్యాల కోసం తీసుకున్న చర్యలను పరిశీలించారు. 'భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ వంటి ఏర్పాట్లను క్రమబద్ధంగా అమలు చేయాలి' అని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

### భక్తులతో కలెక్టర్ ముఖాముఖి

స్వామివారి దర్శనం అనంతరం కలెక్టర్ భక్తులతో మాట్లాడి, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. 'ఈ పవిత్ర ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తాం' అని ఆయన హామీ ఇచ్చారు.

### ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, అర్చకులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 'ఈ ఆలయానికి వస్తున్న భక్తుల సంఖ్య సంవత్సరానికొకసారి పెరుగుతోంది. భవిష్యత్తులో మరిన్ని మౌలిక వసతులు కల్పించి, దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం సహాయపడేలా చూస్తాం' అని కలెక్టర్ పేర్కొన్నారు.

### కలెక్టర్‌కు ఘనసన్మానం

ఆలయ పర్యటన ముగిసిన తర్వాత అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో రామలింగేశ్వర స్వామి ఆలయానికి మరమ్మతులు

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో అతి పురాతనమైన శివాలయం కలదు. ఈ శివాలయం ముందు గల వరండాలో నందీశ్వరుడు వేంచేసి ఉన్నారు. ఈ వరండాకు ఎలాంటి రక్షణ లేక పశువులు, వివిధ జంతువులు శివాలయంలోకి వచ్చి అపవిత్రం చేస్తున్నాయి. ఈ విషయం తెలుసుకున్న గేటుగారేపల్లికి చెందిన భక్తులు బానోతు పరిష్య కాంతమ్మ దంపతుల కుమార్తె అల్లుడు అజ్మీర కృష్ణవేణి శ్యాంలాల్ కుమారుడు గంగాధర్, కుమార్తె శృతి లు సుమారు 1,50,000 రూపాయల విలువైన గ్రిల్స్ లను ఆలయానికి బుధవారం శివరాత్రి పండుగ సందర్భంగా అందజేశారు. ఈ శివాలయము గేటు కారేపల్లి నుంచి సుమారు కిలోమీటర్ దూరంలో బుగ్గ వాగు ప్రక్కన ఉన్నది రాత్రి సమయంలో భక్తులు శివాలయంలోకి వెళ్లాలంటే చీకటితో అలుముకున్న ప్రాంతమై భక్తులు ఆలయానికి వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. చాలా మంది భక్తులు ఆలయానికి రాలేకపోతున్నారు. గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన భక్తుడు మంద అప్పారావు సుమారు ఒక లక్ష 61 వేల రూపాయలను కరెంటు కొరకు 18 స్తంభాలకు చలానా చెల్లించి స్వామి వారిపై ఉన్న భక్తిని తెలియపరిచారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పర్సాపట్టాభి ామారావు, ఈవో కే వేణుగోపాలచార్యులు దాతలను ఘనంగా సన్మానించారు. భక్తులు దాతలు ఇరువురిని అభినందించారు.

# విరుచుకుపడ్డ మైక్రోఫైనాన్స్ ఏజెంట్లు

ఇంట్లోకి చొరబడి దుర్భాషలాడి, కుర్చీతో దాడి ప్రయత్నం | త్రోపులాటలో విరిగిన సామాన్లు



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 27, మహా:** వాయిదా చెల్లించడంలో ఆలస్యం జరిగిందన్న కారణంతో మైక్రోఫైనాన్స్ సంస్థ ఏజెంట్లు ఓ కుటుంబంపై దాడికి పాల్పడిన ఘటన అశ్వారావుపేట పట్టణం లో కలకలం రేపింది. జంగారెడ్డిగూడెంకు చెందిన స్పందన మైక్రోఫైనాన్స్ ఏజెంట్లు ఇంట్లోకి చొరబడి దుర్భాషలాడి, కుర్చీతో దాడికి ప్రయత్నించారని బాధితులు ఆరోపిస్తున్నారు.

### ఏమి జరిగింది?

అశ్వారావుపేట పట్టణానికి చెందిన మహమ్మద్ మౌలాన్ బి తెలిపిన వివరాల ప్రకారం, స్పందన మైక్రోఫైనాన్స్ సంస్థ నుంచి రెండు దఫాలుగా రూ. 80,000 రుణంగా తీసుకున్నామని, ప్రతి నెలా వాయిదాలను చెల్లిస్తూనే వచ్చామని తెలిపారు. ఇప్పటివరకు 18 వాయిదాలు చెల్లించామని, అయితే మార్చి నెలలో ఇన్‌కమ్ టాక్స్ చెల్లించాల్సిన అవసరం రావడంతో ఈ నెల వాయిదా ఆలస్యమవుతుందని, కొంత గడువు కోరామని వివరించారు. ఊహించని విధంగా స్పందన మైక్రోఫైనాన్స్ ఏజెంట్లు దిలీప్, అయ్యప్పలు తమ ఇంటికి వచ్చి దురుసుగా ప్రవర్తించారని, అసభ్య పదజాలంతో దుర్భాషలాడుతూ, కౌంటర్ మాటలు వినిపించారని మౌలాన్ బి ఆరోపించారు. భర్త మహమ్మద్ హుస్సేన్‌ను బెదిరించడమే కాకుండా, అక్కడే ఉన్న కుర్చీ తీసుకుని దాడి చేయడానికి యత్నించారని వాపోయారు. ఈ త్రోపులాటలో ఇంట్లోని కుర్చీలు, ఇతర సామాన్లు విరిగిపోయాయని చెప్పారు.

### 100 నంబర్‌కు కాల్ చేసిన బాధితులు

పోలీసుల సహాయం తీసుకునే ప్రయత్నంలో, 100 నంబర్‌కు కాల్ చేశామని, అయితే పోలీసులు ఆలస్యంగా స్పందించడం బాధాకరమని ఆమె పేర్కొన్నారు. చివరికి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశామని, ఇలాంటి అరాచకాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం డిమాండ్ చేసింది.

### స్థానికుల ఆగ్రహం

మైక్రోఫైనాన్స్ ఏజెంట్ల తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రుణగ్రహీతలు ఒక నెల ఆలస్యం చేస్తే ఇంట్లోకి వచ్చి బెదిరించడం ఎంతవరకు న్యాయమంటూ ప్రశ్నిస్తున్నారు. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు కఠినంగా వ్యవహరించినా, ఇలాంటి వ్యక్తిగత బెదిరింపులు అనాగరికమని వారు అభిప్రాయ పడుతున్నారు.

### పోలీసుల విచారణ..

బాధితుల ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంబంధిత మైక్రోఫైనాన్స్ సంస్థ ఏజెంట్లను విచారణకు పిలిపించినట్లు సమాచారం. ఏజెంట్లు చట్టాన్ని చేతిలోకి తీసుకోవడం సరికాదని, దీనిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై స్పందన మైక్రోఫైనాన్స్ సంస్థ ఇంకా స్పందించాల్సి ఉంది.



# ఆదివాసీల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు



**కారేపల్లి, మహా:** ఆదివాసీల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామని ఆదివాసీ హక్కుల పోరాట సమితి ( తుడుందెబ్బ ) జిల్లా అధ్యక్షులు బచ్చల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కారేపల్లిలో తుడుందెబ్బ జిల్లా కమిటీ సమావేశం తుడుందెబ్బ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా భూ సమస్యలు, ఆదివాసీలపై జరుగుతున్న దాడులపై చర్చించినారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బచ్చలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1/70 , పెసా చట్టం, 5వ షెడ్యూల్లో నూరు శాతం ఎస్టీ రిజర్వేషన్ అమలు, అటవీ హక్కుల చట్టం అమలు ఐక్య ఉద్యమాలు అవసరమన్నారు. ఏప్రిల్ 7,8,9 న తుడుందెబ్బ రాష్ట్ర మహా సభలు కొమరం భీం పోరాట గడ్డ జోడెన్ ఘాట్ లో జరగనున్నట్లు తెలిపారు. ఈ సభకు జిల్లా నుండి ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్తీ రాంప్రసాద్ , జిల్లా ప్రచార కార్యదర్శి దోమల రవి, మండల కార్యదర్శి ఈసం భాస్కర్, నాయకులు కల్తీ పాండు, గలిగ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి

### గురుకులాల సంస్థ జోన్లె ఆఫీసర్ స్వరూపరాణి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 27 మహా:** గురుకులాలలో పది, ఇంటర్ లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు గురుకులాల జోనల్ ఆఫీసర్ కె.స్వరూపరాణి తెలిపారు. నేలకొండపల్లి లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ను గురువారం సందర్శించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల సామర్థ్యం ను తెలుసుకున్నారు. వంట గదిలోకి వెళ్లి వంటలను తనిఖీ చేశారు. విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు. వంటలు ఎలా ఉన్నాయి...రుచికరమైన వంటలు అందిస్తున్నారా లేదా అని విద్యార్థినులు ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...భద్రాద్రి జోన్ లో మొత్తం ఐదు జిల్లాలలో మొత్తం 19,300 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. వారికి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం అందిస్తున్నట్లు తెలిపారు. త్వరలో జరగనున్న పది, ఇంటర్‌లో నూరు శాతం ఫలితాలు సాధించటమే గురుకులాల లక్ష్యం అన్నారు. విద్యార్థులలో వెనకబడిన వారిని గుర్తించి వారి కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ యం. పద్మావతి, సిబ్బంది పాకనాటి క న్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 27 మహా:** మండల కేంద్రం లోని ఎస్సీ, బీసీ కాలనీ లో విద్యుత్ సమస్య పరిష్కారం కొరకు నూతన ట్రాన్స్ ఫార్మర్ ను గురువారం ఏర్పాటు చేశారు. నేలకొండపల్లి ఏఈ కె.రామారావు చొరవ తీసుకుని ఉన్నాతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య ను వివరించారు. ఈ మేరకు ట్రాన్స్ ఫార్మర్ ను మంజూరు చేయించారు. కాలనీలో నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రెండు కాలనీలకు ఒకే ట్రాన్స్ ఫార్మర్ కావటంతో వివిధ సమస్యలు వచ్చేయి అన్నారు. కానీ కొత్త ట్రాన్స్ ఫార్మర్ తో కాలనీలో విద్యుత్ సమస్య ఉండదని అన్నారు. విద్యుత్ లో అంతరాయం లేకుండా నిరంతరం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణరెడ్డి, అసిస్టెంట్ లైన్మేన్ సురేష్ బాబు, రామకృష్ణ, చీ తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన వ్యక్తికి తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుల సహాయం



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 27, మహా:** అశ్వారావుపేటలో బీజేపీ పార్టీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించేందుకు వెళుతున్న తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ వీ రమేష్ మానవత్వం చాటుకున్నారు. రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తిని గుర్తించిన ఆయన, బాధితుని ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, తక్షణమే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అనంతరం బాధితుడిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నారు.

# సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ చేయూత



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 27, మహా:** ఆదివాసీ కుటుంబాలకు సహాయ హస్తం అందించేందుకు సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు డాక్టర్ కొనకళ్ల సుధారాణి ముందుకు వచ్చారు. అశ్వారావుపేట మండలం గుంటిమడుగు సమీపంలోని రమణక్కపేట కాలనీలో నివసించే 20 ఆదివాసీ కుటుంబాలకు నిత్యావసరాలు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆ ప్రాంతంలోని ఆదివాసీ ప్రజలు పేదరికం కారణంగా పోషకాహార లోపంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకుని ఈ సహాయం అందించానని తెలిపారు. ఆదివాసీ ప్రజలు ఇబ్బంది పడటం, అనారోగ్యానికి గురి కావడం నా మనసును కలచివేసింది. అందుకే నేరుగా వారి వద్దకు వెళ్లి ఈ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించాను అని అన్నారు. అనంతరం ఆమె ఆదివాసీ ప్రజలతో ముచ్చటిస్తూ, ఆరోగ్య సూచనలు, పోషకాహార ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. సమాజంలో అణగారిన వర్గాలను ఆదుకునే కార్యక్రమాలు కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఆమె సేవా కార్యక్రమాన్ని స్థానికులు ప్రశంసించారు.

మహా పత్రిక
ANN తెలుగు

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు



**అశ్వారావుపేట/దమ్మపేట, ఫిబ్రవరి 27, మహా:** అశ్వారావుపేట నియోజకవర్గంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సూచించారు. దమ్మపేట మండలంలో ప్రధాన రహదారులపై నిర్మిస్తున్న స్పీడ్ హంప్స్‌ను పరిశీలించిన అనంతరం, ఆర్ అండ్ బీ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రధాన రహదారులతో పాటు సాధారణ రహదారులపై కూడా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలు, దేవాలయాలు, ప్రమాదకరమైన మూలమలుపులు, గతంలో ఎక్కువ ప్రమాదాలు జరిగిన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అంతేకాదు, ప్రమాద ప్రదేశాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, డ్రైవర్లకు ముందు నుంచే హెచ్చరికలు ఇవ్వాలి అని ఆదేశించారు. ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల పోలింగ్



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 27, మహా:** అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. పోలింగ్ కేంద్రం పీఎస్ నెం. 80లో మొత్తం 47 మంది ఓటర్లకు గానూ 44 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో 20 మంది పురుషులు, 24 మంది మహిళలు ఉండగా, 91.48 శాతం పోలింగ్ నమోదైంది. ఓటింగ్ సజావుగా సాగేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు అదనపు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ పూర్తయ్యాక, బ్యాలెట్ బాక్సులను భద్రతతో స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన దయాకర్ రెడ్డి



**కూసుమంచి, ఫిబ్రవరి 27,మహా:** కూసుమంచి మండలంలోని అజ్మీరహీరామాన్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని బురెని గుట్టతండా గట్టు పైన శ్రీ మునీశ్వరుడి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, కూసుమంచి మంత్రి క్యాంప కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. మునీశ్వరుడి ఆలయాన్ని మహాశివరాత్రి సందర్భంగా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బానోతు శ్రీనివాస్ నాయక్, జూకూరి గోపాలరావు, మాజీ సర్పంచులు చాట్ల పరుశురాం, మూడు కోట్యా నాయక్, రవి, శివ, నాగేశ్వరరావు, శ్రీను, రామచంద్రనాయక్, గన్యా నాయక్ తండా పెద్దలు మహిళలు యువకులు భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మావోయిస్టుల కుట్ర భగ్నం చేసిన బలగాలు



**మహా భద్రాచలం:** సుక్మా జిల్లా, కుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని గోలపల్లి రహదారిలో భద్రతా బలగాలను మట్టు పెట్టేందుకు మావోయిస్టులు అమర్చిన ఐదు కేజీల ఐ ఈ డి బాంబును భద్రతా బలగాలు ముందుగా గుర్తించి నిర్వీర్యం చేశారు. సి ఆర్ పి ఎఫ్ 228 బెటాలియాన్ ఆధ్వర్యంలో జవాన్లు మావోయిస్టుల కోసం అడవులను గాలిస్తుండగా తనిఖీలలో భాగంగా రహదారిపై బాంబు ఉన్నట్లు గుర్తించి అక్కడికక్కడే పేల్చివేశారు. బాంబు బ్లాస్ట్ కావడంతో రహదారిపై ఐదు అడుగులు గొయ్యి ఏర్పడింది. ముందుగా గుర్తించకపోతే బలగాలకు భారీ ప్రాణ నష్టం వాటిల్లేది.

# విద్యా గడ్డపై వికృత చేష్టలు

## విద్యార్థినులపై అసభ్య ప్రవర్తన

- 14 ఏళ్లుగా అక్రమంగా విధులు
- ధ్రువపత్రాలు లేకుండానే కళాశాలలో స్థిరపడిన విద్యా మాఫియా
- మైనర్ బాలికకు అసభ్య సందేశాలు.. ఇంటర్ బోర్డ్ ఆగ్రహం
- 48 గంటలు గడిచినా వివరణ ఇవ్వని అధ్యాపకుడు
- శాఖపరమైన చర్యలు తప్పవా?
- విద్యార్థినుల భద్రతపై ప్రశ్నార్థకం.. తల్లిదండ్రుల ఆందోళన



**ఖమ్మం - మహా:** విద్యార్థులకు భవిష్యత్‌ను తీర్చిదిద్దే చోటే, వారికి భయానక అనుభవాలు ఎదురయ్యే పరిస్థితులు కనిపిస్తే, విద్యా వ్యవస్థ నైతికంగా ఎక్కడ నిలబడిందో ప్రశ్నించాల్సి ఉంటుంది. ఖమ్మం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చోటుచేసుకున్న ఈ ఘటన, విద్యార్థుల భద్రతకు, కళాశాల నైతిక విలువలకు పెద్ద ముప్పుగా మారింది. 14 ఏళ్లుగా విద్యా ధ్రువపత్రాలు లేకుండానే విధులు నిర్వహిస్తున్న ఒకేషనల్ అధ్యాపకుడు, మైనర్ బాలికకు అసభ్య సందేశాలు పంపి, మరికొన్ని విద్యార్థినులను లోభపర్చేందుకు ప్రయత్నించడం విద్యా రంగంలో కలకలం రేపుతోంది.తల్లిదండ్రుల ఫిర్యాదుతో ప్రిన్సిపాల్ స్పందించి, షోకాజ్ నోటీసు జారీ చేసినా, 48 గంటలు గడిచినా అధ్యాపకుడు వివరణ ఇవ్వలేదు. విచారణలో అతను ధ్రువపత్రాలు లేకుండానే 14 ఏళ్లుగా కళాశాలలో విధులు నిర్వహిస్తున్నట్లు బయటపడటం విద్యా శాఖను షాక్‌కు గురిచేసింది. ఇప్పటికే విజిలెన్స్, ఇంటర్ బోర్డు, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు విచారణ మొదలు పెట్టగా, త్వరలో శాఖపరమైన చర్యలు తప్పవని తెలుస్తోంది.

### అధ్యాపకుడి వికృత చేష్టలు

**విద్యార్థుల భద్రతకు పెనుముప్పు**

విద్యార్థుల భద్రత కోసం కళాశాలల్లో అనేక నిబంధనలు అమలులో ఉన్నా, కొందరు బాధ్యతారహిత అధ్యాపకులు అవి గాలికొదిలేసి నైతిక విలువలకు భంగం కలిగిస్తున్నారు. ఖమ్మం బాలికల జూనియర్ కళాశాలలో ఒకేషనల్ అధ్యాపకుడిగా 14 ఏళ్లుగా విధులు నిర్వర్తిస్తున్న ఓ వ్యక్తి, మైనర్ బాలికకు అసభ్య సందేశాలు పంపుతూ, మరికొంత మంది విద్యార్థినులను లోభపర్చేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇది తల్లిదండ్రుల దృష్టికి వెళ్లిన తర్వాత, వారు కళాశాల ప్రిన్సిపాల్‌కి ఫిర్యాదు చేయడంతో విషయం బయటపడింది. ఈ ఘటనతో విద్యార్థినులు భయభ్రాంతులకు గురవుతున్నారని, విద్యాసంస్థల్లో కఠిన నియంత్రణ అవసరమని పలువురు విద్యావేత్తలు అంటున్నారు. ఈ ఘటన విద్యా వ్యవస్థలో ఉన్న అనైతిక ప్రవర్తనలకు ఒక దారుణ ఉదాహరణ. విద్యార్థినుల భద్రతను కాపాడాల్సిన స్థావరాలే, వారు భయపడే ప్రదేశాలుగా మారితే, సమాజం ఉరుకుపడాల్సిన సమయం ఆసన్నమైంది.

**ప్రిన్సిపాల్ నివేదిక.. విజిలెన్స్ విచారణ**

ఈ ఘటనకు సంబంధించి ప్రిన్సిపాల్ నివేదికను ఇంటర్ బోర్డుకు సమర్పించగా, అదనపు విచారణ కోసం విజిలెన్స్, చైల్డ్ వెల్ఫేర్, విద్యా శాఖ అధికారులు రంగంలోకి దిగారు. విచారణలో పూర్తి వివరాలు బయటపడిన తర్వాత, ఈ అధ్యాపకుడిపై కఠిన చర్యలు తప్పవని తెలుస్తోంది. మరోవైపు, ఈ వ్యవహారం వెలుగులోకి రాగానే విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కళాశాలలో చదువుతున్న తమ పిల్లల భద్రతపై తల్లిదండ్రులు తీవ్రంగా ఆలోచిస్తున్నారు.

ఈ కేసులో కేవలం ఒక అధ్యాపకుడిపై కాకుండా, అతనిని నియమించిన విధానం, అతని ధ్రువపత్రాల లేమిని ఎంత కాలంగా గుర్తించలేదనే అంశాలపై సమగ్ర విచారణ అవసరం. విద్యార్థుల భద్రతకు భంగం కలిగించే అశాస్త్రీయ నియామకాలు ఇకపై జరగకుండా కఠిన నియంత్రణ విధించాలని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇదే విషయంలో ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారులు, ఇంటర్మీడియట్ బోర్డు కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ఏ విద్యా సంస్థలోనైనా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలంటే, సమర్థమైన నియంత్రణ విధానాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

**ధ్రువపత్రాలు లేకుండా 14 ఏళ్లుగా విధులు**

ఈ కేసు మరిన్ని విచిత్రమైన విషయాలను వెలుగులోకి తెచ్చింది. అసలు ఇతను 14 ఏళ్లుగా కళాశాలలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ, తన విద్యార్హత ధ్రువపత్రాలను సమర్పించలేదని తేలింది. కళాశాల యాజమాన్యం అతన్ని ఎలా నియమించిందనే ప్రశ్నకు ఇంకా సమాధానం దొరకలేదు.

**ప్రిన్సిపాల్ నివేదికపై ఇంటర్ బోర్డ్ ఆగ్రహం**

తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు, కళాశాల ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్ ఆ అధ్యాపకుడికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. నోటీసులో 48 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అయితే, సమయం ముగిసినా, అతను ఎలాంటి వివరణ ఇవ్వకపోవడం అనుమానాస్పదంగా మారింది. దీంతో, ప్రిన్సిపాల్ తన నివేదికను ఇంటర్ బోర్డుకు పంపగా, బోర్డు అధికారులు ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించారు.

మహా పత్రిక
ANN తెలుగు

# గ్రీన్ ల్యాండ్ డెవలపర్స్ భూ కుంభకోణం



**ఖమ్మం - మహా:** ఖమ్మం జిల్లా వైరా పరిధిలో గ్రీన్ ల్యాండ్ డెవలపర్స్ పేరుతో భారీ భూ కుంభకోణం వెలుగు చూసింది. ముగ్గురు ప్రధాన భాగస్వాములు కలిసి అక్రమ రిజిస్ట్రేషన్లు నిర్వహించినట్లు పోలీసుల విచారణలో స్పష్టమైంది. డిసెంబర్ 28 అర్ధరాత్రి నుంచి డిసెంబర్ 29 తెల్లవారుజామున వరకు భారీ స్థాయిలో రిజిస్ట్రేషన్లు జరిగాయి. విచారణలో అనేక నకిలీ పేర్లను ఉపయోగించి భూముల రిజిస్ట్రేషన్లు జరిగినట్లు అధికారులు గుర్తించారు.ఈ వ్యవహారం నేపథ్యంలో 2025 ఫిబ్రవరి 25న కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మొత్తం తొమ్మిది మందిపై ఐపిఇ సెక్షన్ 420, 467, 468, 120అ కింద అభియోగాలు నమోదయ్యాయి. ఈ కేసులో ప్రధాన నిందితులుగా మక్కెన రాము, ముళ్ల కిషోర్, కర్నాటి శరత్, బొబ్బాల రాంబాబు, పుసులూరి అరవింద్, మేకల అజయ్, పందిళ్లపల్లి రాజా, బోనగిరి ఉపేందర్ గుర్తించబడ్డారు. ఈ వ్యవహారంలో రియల్ ఎస్టేట్ మాఫియా కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బాధితుల భూములను వేరొకరికి విక్రయించి, డబుల్ రిజిస్ట్రేషన్ కుంభకోణాన్ని అర్ధరాత్రి సమయంలో పూర్తి చేశారు. మొత్తం 1.5 లక్షల గజాల భూమి వివాదంలో ఉందని సమాచారం. వైరా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేసిన కొందరు అధికారుల ప్రమేయం కూడా ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి రాత్రిపూట రిజిస్ట్రేషన్లు జరిపారని తెలుస్తోంది. అధికారుల సహకారంతోనే ఈ అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయని భావిస్తున్నారు.

### బాధితుల ఆందోళన న్యాయం కోసం పోరాటం

కుంభకోణానికి గురైన బాధితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ భూములను అక్రమంగా విక్రయించిన వ్యవహారం వెలుగులోకి రావడంతో, న్యాయం కోసం పోరాడుతున్నారు. ఈ కేసును తీవ్రంగా పరిగణిస్తూ ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించేందుకు చర్యలు తీసుకుంటోంది.

### పోలీసుల దర్యాప్తు వేగవంతం

పోలీసుల దర్యాప్తులో అనేక కీలక అంశాలు వెలుగు చూస్తున్నాయి. నిందితుల ఆస్తుల వివరాలు, అక్రమ లావాదేవీల గురించి మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడయ్యే అవకాశముంది. ఖమ్మం జిల్లాలో ఈ కేసు తీవ్ర సంచలనం సృష్టించగా, భవిష్యత్తులో మరిన్ని కీలక విషయాలు బయటపడే అవకాశం ఉంది.

## యువతి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు: సత్తుపల్లి రూరల్ సిఐ

**సత్తుపల్లి , ఫిబ్రవరి 27 , మహా:** యువతి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు పది వేల రూపాయల జరిమానా విధిస్తూ సత్తుపల్లి 6వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి యం. శ్రీనివాస్ తీర్పును వెలువరించినట్లు సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తలింగయ్య తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. 2020 సంవత్సరంలో పెనుబల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన యువతి హత్య కేసును అప్పటి అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేసి చార్జ్‌షిట్‌ను సమర్పించగా వాదోపవాదనలు విన్న న్యాయాధికారి యం .శ్రీనివాస్ గురువారం నిందితుడు బోల్లేడు నితిన్ 20 సం, (సత్తుపల్లి) కు జీవిత ఖైదు, రూ.10,000 జరిమానా విధించినట్లు సిఐ వెల్లడించారు. ఈ కేసులో నిందితుడికి శిక్షపడే విధంగా పని చేసిన అప్పటి సిఐలు సురేష్ కుమార్, రవికుమార్, కరుణకర్, ప్రస్తుత సిఐ మత్తు లింగయ్య, పెనుబల్లి ఎస్సై వెంకటేశ్ ను ఏపీపీ అబ్దుల్ బాషా, కోర్టు కానిస్టేబుల్ గిరి ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## నర్సిరెడ్డి గెలుపుతోనే సమస్యల పరిష్కారం



**కారేపల్లి, మహా:** నల్గొండ – ఖమ్మం–వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి తెలుపుతోనే విద్య రంగ సమస్యలు పరిష్కారం అవుతాయని టీఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర నాయకులు జీవీ.నాగమల్లేశ్వరరావు, జూనియర్ కళాశాల లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పి శెట్టి సురేష్, కేజీబీవీ ఉపాధ్యాయ సంఘం జిల్లాకార్యదర్శి ఎం.కవిత లు మాట్లాడుతూ స్వార్ధ ప్రయోజనాలు, పైరవీలకు తావులేకుండా విద్యరంగంలో పని చేస్తున్న ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం కు నర్సిరెడ్డి పని చేశారన్నారు. ఆయన గెలుపుకు కృషి చేసిన అభిమానులు వివిధ సంఘాల నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో యూటిఎఫ్ మండల కార్యదర్శి బీ.మంగీలాల్, నాయకులు బాలాజీ, భాస్కర్, బానోత్ రాందాస్, కేలోత్ రాములు, ఈరునాయక్ టీపీటీఎఫ్ నాయకులు శ్రీనినాసరావు, రాంకోటి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, సీపీఐ(ఎంఎల్) జిల్లా నాయకులు వై.ప్రకాష్, గిరిజన సంఘం నాయకులు మూడు శోభన్, బానోత్ బన్సీలాల్, వజ్జా రామారావు, ముక్కా సీతారాములు, కే.ఉమావతి, యనమగండ్ల రవి, ముండ్ల ఏకాంబరం, తలారి దేవప్రకాశ్, కొత్తూరి రామారావు, రేగళ్ల మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైరా నియోజకవర్గ మైనార్టీ మాజీ సెల్‌ను పరామర్శించిన ఉద్యమ నేత



**కారేపల్లి, మహా:** కారేపల్లి కి చెందిన మైనారిటీ నాయకులు మహమ్మద్ సాదిక్ అలీ ఇటివల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు విషయం తెలుసుకున్న ఉద్యమ నేత టిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి భూక్య చందు నాయక్ దంపతులు మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి గ్రామంలో చికిత్స పొందుతున్న ఆయనను కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుకున్నారు. సాధిక్ అలీ కుటుంబాని ధైర్యం చెప్పి కొంత ఆర్ధికసాయం అందించారు. సాదిక్ అలీ త్వరగ కొలుకోవాలని ఆకాంక్షించారు.

## బోనకల్ మండలంలో 100% పోలింగ్ నమోదు

**బోనకల్, ఫిబ్రవరి 27,మహా:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం టీచర్ ఎమ్మెల్సీ ఓట్లు ఉదయం 8 గంటలకి ప్రారంభమయ్యాయి,పోలింగ్ బూత్ నెంబర్ 100 లో34 మంది ఓటర్లు ఉండగా, సాయంత్రం నాలుగు గంటల లోపు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు,అందులో 16 మంది పురుష ఓటర్లు,18 మంది స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, 100% మండల కేంద్రంలో పోలింగ్ విజయవంతంగా ముగిసిందని పోలింగ్ అధికారులు తెలిపారు. ఉదయం నుంచే పలు ప్రాంతాల నుంచి ఓటర్లు ఆసక్తిగా ఓటింగ్ లో పాల్గొన్నారు.మండల ప్రత్యేక అధికారి,కడారి విజయభాస్కర్ రెడ్డి,తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎస్సై కడగండ్ల మధుబాబు, ఓటింగ్ సరళిని నిత్యం పర్యవేక్షించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు వారు బందోబస్తు ఏర్పాటు చేశారు,పోలింగ్ కేంద్రం వద్ద ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది.

## కామేపల్లి యమ్మెల్సీ శాంతం 95.29 నమోదు



**కామేపల్లి ఫిబ్రవరి 27(మహా ):** ఖమ్మం వరంగల్ నల్గొండ టీచర్ యుమ్మెల్సీ ఎన్నిక గురువారం కామేపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఏటువంటి అవాంఛనీయ సంఘటన లేకుండా ప్రశాంతంగా 95. 29 % విజయవంతంగా నమోదయింది అయినట్లు తాసిల్దార్ సుధాకర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు మధ్య జరిగిన పోలింగ్ నమోదులో మహిళలు 19 మంది పురుషులు 62 తమ ఓటు హక్కును బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారు కేవలం నలుగురు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకోకుండా ఉన్నట్లు తెలిపారు సాయంత్రం సమయం ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్స్ కు సీజ్ వేసి ఈవియం భద్రపరచు కేంద్రానికి తరలించారు తాసిల్దార్ వెంట ఎంపీడీవో రవీందర్ స్థానిక పంచాయతీ కార్యదర్శి నరసింహ సిబ్బంది మోసం రవి బావ్ సింగ్ తదితరులు ఉన్నారు.

## నేడు డైల్ యువర్ డిఎం



**మహా భద్రాచలం:** శుక్రవారం ఉదయం 11 గంటలనుండి 12 గంటలవరకు డయల్ యువర్ డి ఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఆర్ టీ సి డిపో మేనేజర్ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ టీ సి సమస్యలు, సలహాలు గురించి తెలియజేయాలి అనుకున్న వారు ఆ సమయంలో 9959225960 నెంబర్ కి కాల్ చేసి డి ఎం దృష్టికి సమస్యలు తెలపవచ్చని పేర్కొన్నారు.

## రామయ్య సేవలో టూరిజం కార్పొరేషన్ చైర్మన్



**మహా భద్రాచలం:** తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా భద్రాచలం బ్రిడ్జి సెంటర్ నుండి టీ పీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు పటేల్ రమేష్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు.

## మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి



**భద్రాద్రి కొత్తగూడెం ,ఫిబ్రవరి 27 మహా :** మహిళలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై అవగాహన సదస్సును సర్వీసెస్ సెక్రటరీ గొల్లపూడి భానుమతి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ప్రదేశాలలోమహిళా ఉద్యోగులపై తోటి సాహుద్యోగులు లైంగిక వేధింపులకు గురి చేస్తే మహిళా చట్టాలను ఉపయోగించి ఫిర్యాదు చెయ్యాలని సూచించారు. ఎవరైనా మహిళలు వేధింపులకు గురైతే నేరుగా ఫిర్యాదు చేస్తే విచారణ చేపట్టి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వేధింపులకు గురైన మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పైన మహిళలకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా కలెక్టర్ మహిళలకు ఆర్థిక అక్షరాస్యత కష్టపడి సంపా దించిన వాటికి విలువను, గుర్తింపును తీసుకవస్తుందన్నా రు. భవిష్యత్ ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందన్నారు.బ్యాంకు పరిధిలోని ప్రజలందరూ జీవనజ్యోతి, ప్రధానమంత్రి యోజన ఇతర పథకాలన్నీ వినియోగించుకోవాలని, వాటి గురించి అవగాహన చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. అనంతరం జిల్లా న్యాయ సేవా అధికారి సమస్త కార్యదర్శి భానుమతి మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు నేరమని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి జి.భానుమతి తెలిపారు. సేవాధికార సంస్థ ఈ సందర్భంగ న్యాయమూర్తి మాట్లాడుతూ లైగింక వేధింపుల నివారణకు విశాఖ మార్గదర్శకాలను భారతసుప్రీం కోర్టు జారీచేసిందని ఆమె గుర్తు చేశారు. స్త్రీల రక్షణ కోసం చట్టం అనే బలమైన సాధనం ఉందని, ఎంతటి బలవంతుడైన చట్టం ముందు సమానమే అన్నారు. మహిళా సాధికారతకు వ్యక్తులు, వ్యవస్థలు సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ విద్యా చందన, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, మహిళా శిశు మరియు వయోవృద్ధుల శాఖ అధికారి స్వర్ణలత లెనినా, ఎస్బిఐ బ్యాంక్ రీజనల్ మేనేజర్ రాజబాబు, జిల్లా భారత్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

- సాయంత్రం 4.00 గంటల వరకు 93.05 శాతం
- పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించిన
- జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్

**ఖమ్మం,మహా:** జిల్లాలో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించినట్లు, సాయంత్రం 4.00 గంటల వరకు 93.05 శాతం పోలింగ్ నమోదు అయిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రిక్కా బజార్ హైస్కూల్ లో ఉన్న టీచర్స్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ శాసన మండలిలో టీచర్స్ స్థానాల ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన 24 పోలింగ్ కేంద్రాలలో టీచర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్ ట్లు తెలిపారు.జిల్లాలో 4089 మంది టీచర్ ఓటర్స్ ఉన్నారని, ఉదయం 8.00 గంటల నుంచి ఉదయం 10.00 గంటల వరకు 20.35 శాతం, మధ్యాహ్నం 12.00 గంటల వరకు 54.34 శాతం, మధ్యాహ్నం 2.00 గంటల వరకు 79.53 శాతం, సాయంత్రం 4.00 గంటలకు 93.05 శాతం పోలింగ్ నమోదు అయిందని తెలిపారు. సాయంత్రం 4.00 గంటల వరకు టీచర్స్ ఎన్నికలలో 3805 మంది ఓటు వేయగా, అందులో 2218 మంది పురుష ఓటర్లు, 1587మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత నల్గోండలో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కోసం అవసరమైన బందోబస్తు, ఏర్పాట్లు పోలీసులు కట్టుదిట్టంగా చేశారని, పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ అన్నారు.



# ఖమ్మం కార్పొరేషన్ ప్రతినిధుల పుణె పర్యటన

- పట్టణ శుభ్రత, అభివృద్ధిపై అవగాహన పెంపు లక్ష్యం
- పుణెలో విజయవంతమైన మోడళ్లను పరిశీలించనున్న కార్పొరేటర్లు
- స్వచ్ఛత, వ్యర్థాల నిర్వహణలో ఆధునిక విధానాల అధ్యయనం
- ఖమ్మాన్ని మరింత పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దే దిశగా కీలక అడుగు




**ఖమ్మం - మహా:** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పట్టణ శుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, వ్యర్థాల శాస్త్రీయ నియంత్రణ తదితర అంశాల్లో పురోగమించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం కార్పొరేషన్‌కు చెందిన 43 మంది కార్పొరేటర్లు మార్చి 6 నుండి 8వ తేదీ వరకు మహారాష్ట్రలోని పుణె నగరానికి శిక్షణ పర్యటనకు వెళ్తున్నారు. ఈ పర్యటనలో కార్పొరేటర్లు పుణెలో అమలవుతున్న అత్యుత్తమ శానిటేషన్ విధానాలను, స్మార్ట్ వ్యర్థాల నిర్వహణ విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించనున్నారు. పుణె నగరం స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేస్తూ దేశవ్యాప్తంగా ఆదర్శప్రాయంగా నిలుస్తోంది. వ్యర్థాలను వర్గీకరించడం, మురుగు నీటి శుద్ధి, పరిశుభ్రత ప్రమాణాలను మెరుగుపరచడం, ప్రజల్లో అవగాహన పెంపు వంటి ప్రయోగాత్మక, సమర్థవంతమైన విధానాలు అక్కడ అమలవుతున్నాయి. ఖమ్మం కార్పొరేటర్లు ఈ విజయవంతమైన మోడళ్లను అధ్యయనం చేసి, తమ పట్టణానికి అనువుగా ఎలా అమలు చేయాలనే దానిపై సమగ్ర ప్రణాళిక రూపొందించనున్నారు.

### శానిటేషన్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవగాహన పర్యటన

పుణె మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య నిర్వహణలో ఆధునిక టెక్నాలజీ వినియోగం, చెత్త రీసైక్లింగ్ విధానాలు, జీవ వైవిధ్యాన్ని కాపాడే విధానాల అమలులో ముందంజలో ఉంది. ఖమ్మం కార్పొరేటర్లు ఈ విషయాల్లో లోతుగా అధ్యయనం చేసి, ఖమ్మంలోనూ ఆధునిక పారిశుద్ధ్య విధానాలను అమలు చేయడానికి ప్రణాళిక రూపొందించనున్నారు.

### స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధనలో ఖమ్మం ముందంజ

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పట్టణ శుభ్రతను మెరుగుపరచడం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం, చెత్తను శాస్త్రీయంగా నిర్వహించడం వంటి కీలక రంగాల్లో ముందుకు సాగుతోంది. ఈ అవగాహన పర్యటన ఖమ్మం కార్పొరేటర్లకు నూతన ఆలోచనలను అందిస్తూ, పట్టణ అభివృద్ధిలో కీలకమైన మార్పులను తీసుకురావడానికి సహాయపడనుంది.

### పౌరుల భాగస్వామ్యంతో శుభ్రమైన ఖమ్మం దిశగా

పుణె పర్యటన అనంతరం కార్పొరేటర్లు తమ పరిశీలన ఫలితాలను మున్సిపల్ సమావేశాల్లో సమర్పించి, ఖమ్మం పట్టణంలో అమలు చేయగల విధానాలను ప్రతిపాదించనున్నారు. పౌరుల సహకారంతో ఖమ్మాన్ని మరింత పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు కార్పొరేషన్ పటిష్టంగా ముందుకెళ్లనుంది. ఈ పర్యటన ద్వారా పట్టణ పారిశుద్ధ్య సంస్కృతిని మరింత పరిపుష్టం చేసే దిశగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కీలక అడుగులు వేస్తోంది.

## మల్కన్గిరి రైల్వే లైన్ అనుబంధ పనులు త్వరగా చేపట్టండి

**మహా భద్రాచలం:** ఒడిస్సా రాష్ట్రం మల్కన్గిరి నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాండురంగాపురం వరకూ కేంద్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన రైల్వే లైన్ పనులు త్వరత గతిన చేపట్టాలని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు లు ప్రధాన మంత్రి మోదీ కి లేఖ పంపారు.ఒడిస్సా, చతిస్గడ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, ఆదివాశీల అభివృద్ధికి ఉపయోగపడే ఈ రైల్వే మార్గం అనుబంధ పనులు అయిన నదులపై రోడ్ కం రైల్వే మార్గాలను నిర్మించడంతో పాటు నీటి పారుదల ప్రాజెక్ట నిర్మాణం చేపట్టాలని ఆ లేఖలో కోరారు. గిరిజనులు పండించే పంటలకు మార్కెట్ కల్పించుకోవడానికి ఈ నూతన రైల్వే మార్గం దోహదపడుతుందని పేర్కొన్నారు. అంతే కాకుండా గిరిజనుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి, ఖనిజ రవాణాకు కూడా అత్యంత ప్రయోజనం అని తెలిపారు.